e
ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 16-10-2025 సంపుటి : 1 సంచిక :121 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## యుద్ధం ఆపకుంటే ఉక్రెయిన్‌కు తొమహాక్‌లు ఇస్తాం

రష్యాకు అమెరికా అధ్యక్షుడు
డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

ఉక్రెయిన్‌కు ఈ ఆయుధాలు
అందాలని రష్యా కోరుకోదని వ్యాఖ్య



వాషింగ్టన్: ఉక్రెయిన్‌తో సుదీర్ఘకాలంగా చేస్తున్న యుద్ధాన్ని రష్యా వెంటనే ఆపకుంటే తాము ఉక్రెయిన్‌కు అత్యంత శక్తిమంతమైన దీర్ఘశ్రేణి క్షిపణులైన తొమహాక్‌లు అందిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. మిగతా 2లో

## చైనాను అడ్డుకోవడానికి భారత్ మద్దతు కావాలి: స్కాట్ బెసెంట్

అమెరికా, చైనా మధ్య టారిఫ్‌ల
కారణంగా ట్రేడ్ వార్ కొనసాగుతోంది.

అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం విషయంలో
అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తోంది.



వాషింగ్టన్: అమెరికా, చైనా మధ్య టారిఫ్‌ల కారణంగా ట్రేడ్ వార్ కొనసాగుతోంది. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం విషయంలో అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చైనాకు వ్యతిరేకంగా భారత్ మద్దతు ఇవ్వాలని ఆశిస్తున్నట్లు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## చంద్రబాబు డైరెక్షన్‌తోనే జనార్దనరావుతో

# వీడియో రికార్డింగ్

ఆయన సూచనలతోనే తెరపైకి జోగి రమేష్
పేరు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు

నకిలీ మద్యం కేసులో వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు.
ఇందులో భాగంగానే ఈ కేసులో అరెస్టయి, రిమాండులో ఉన్న నిందితుడు అద్దేపల్లి జనార్దనరావుతో వైఎస్సార్‌సీపీ నేత, మాజీమంత్రి జోగి రమేష్ పేరును చెప్పిస్తూ వీడియో లీక్ చేయించారని అన్నారు.



నకిలీ మద్యం కేసులో వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. ఇందులో భాగంగానే ఈ కేసులో అరెస్టయి, రిమాండులో ఉన్న నిందితుడు అద్దేపల్లి జనార్దనరావుతో వైఎస్సార్‌సీపీ నేత, మాజీమంత్రి జోగి రమేష్ పేరును చెప్పిస్తూ వీడియో లీక్ చేయించారని అన్నారు. సీఎం చంద్రబాబు మిగతా 2లో

## సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి

# గూగుల్ రాక...

- ప్రాజెక్టు ద్వారా 1.88 లక్షలు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని వ్యాఖ్య
- రాబోయే రోజుల్లో ప్రతివారం ఒక కొత్త ప్రాజెక్టు ప్రకటన ఉంటుందని వెల్లడి
- హైదరాబాద్‌ను మైక్రోసాఫ్ట్ మార్చినట్టే విశాఖను గూగుల్ మారుస్తుందన్న లోకేశ్
- ఏపీలో బుల్లెట్ ట్రైన్ వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. టెక్ దిగ్గజం గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖపట్నంలో తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఇది భారత చరిత్రలోనే అతిపెద్ద సింగిల్ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ) అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కేవలం రాష్ట్రానికే కాదని, యావత్ భారతదేశానికే గర్వకారణమని ఆయన అన్నారు. అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ ఇదేనని తెలిపారు. ఈ ఒక్క పెట్టుబడితోనే రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,000 ఉద్యోగాలు లభిస్తాయని, రాబోయే ఐదేళ్లలో స్థానిక ఆర్థిక వ్యవస్థపై దాదాపు రూ.48 వేల కోట్ల సానుకూల ప్రభావం చూపుతుందని వివరించారు.

**అందరం గర్వపడాల్సిన సమయం: మంత్రి లోకేశ్**

**మంగళగిరిలో టాటా హిటాచి షోరూం ఓపెనింగ్**

**భారత చరిత్రలోనే ఇది అతిపెద్ద సింగిల్ ఎఫ్‌డీఐ**

**గూగుల్ రాకుండా వైసీపీ నేతలు మెయిల్స్ పెట్టారు**

"గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలను మార్చినట్లే, ఇప్పుడు గూగుల్ విశాఖ దశను మార్చబోతోంది" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ ప్రాజెక్టును సాధించడం వెనుక సీఎం చంద్రబాబు దార్శనికత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషి ఉందని లోకేశ్ తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. టెక్ దిగ్గజం గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖపట్నంలో తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఇది భారత చరిత్రలోనే అతిపెద్ద సింగిల్ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ) అని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా 2లో

## పద్ధతి మార్చుకోండి.. లేదంటే చర్యలు తప్పవు



- నెల్లూరు టీడీపీ నేతల వర్గపోరుపై అధిష్ఠానం ఆగ్రహం
- కోటంరెడ్డి, వేమిరెడ్డి తీరుపై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా అసంతృప్తి
- చంద్రబాబు ఆదేశాలతో రంగంలోకి దిగిన పల్లా శ్రీనివాసరావు
- ఇద్దరు నేతలకు ఫోన్ చేసి గట్టిగా హెచ్చరిక
- పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టీకరణ

నెల్లూరు జిల్లా టీడీపీలో నేతల మధ్య నెలకొన్న వర్గ విభేదాలపై పార్టీ మిగతా 2లో

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం



- పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- గూగుల్ రాక వెనుక ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉందన్న ముఖ్యమంత్రి
- రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్న మోదీ మిగతా 2లో

## ప్రధాని ఏపీ పర్యటన.. కొత్త అవకాశాలకు ద్వారమన్న మంత్రి

**ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలి**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్నారు.
ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు.



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి మిగతా 2లో

## 'ఆ భయంతోనే చంద్రబాబు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు'

**టీడీపీ ప్రభుత్వం కల్తీ మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్నారు.**

నకిలీ మద్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డగోలుగా బరితెగించి వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.
పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శులతో సజ్జల సమావేశమయ్యారు.



నకిలీ మద్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డగోలుగా బరితెగించి వ్యవహరిస్తున్నారని మిగతా 2లో

## రైతులు అధిక ఆదాయం వచ్చే నూనెపంటల వైపు మొగ్గు చూపాలి




- రైతులు అధిక ఆదాయం వచ్చే నూనె గింజలు, ఆయిల్ పామ్ ,ఉద్యానవన పంటల వైపు మొగ్గుచూపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు.
- యూరియా వాడకాన్ని తగ్గించి, సమతుల్య ఎరువుల వాడకం అలవర్చుకోవాలని ఆయిల్ పామ్ లో అంతర పంటలు వేసి తక్కువ విస్తీర్ణంలో అధిక ఆదాయం పొందే విధంగా వ్యవసాయ ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు.

## బనకచర్ల ప్రాజెక్టు ఆపే ఉద్దేశ్యం ప్రభుత్వానికి

# ఉందా? లేదా..?

- పాత డేట్ (10-10-2025) తో లేఖ విడుదల చేయడం తప్పు.. ఏపీ అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టును ఆపే ఉద్దేశ్యం తెలంగాణ ప్రభుత్వానికి ఉందా?లేదా? అని మాజీ మంత్రి హరీశ్ రావు సూటి ప్రశ్న వేశారు.
- గోదావరి బనకచర్ల ప్రాజెక్టు పీఎఫ్ఆర్ టెక్నో ఎకనామికల్ అప్రైజల్ కోసం వచ్చిందని, అనుమతుల ప్రక్రియ ప్రోగ్రెస్‌లో ఉందని, ప్రాసెస్ చేస్తున్నాం అని స్పష్టం చేస్తూ.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సెప్టెంబర్ 23 నాడు సీఎం రేవంత్ రెడ్డి కి ఉత్తరం రాశారని తెలిపారు.
- ఇదే విషయాన్ని నేను అక్టోబర్ 11 తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించి నిలదీశానని అన్నారు.
- అనుమతులు ఇవ్వొద్దు అంటూ కేంద్ర మంత్రికి ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయకపోవడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.

**గురుకులాలకు నిధులపై సీఎం మాటలు నీటి మూటలేనా..?**


**ఎందుకు కేంద్ర జలశక్తి సెక్రటరీకి ఉత్తరం రాయడం లేదు?**

**కమీషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..?**

**కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?'**

పాత డేట్ (10-10-2025) తో లేఖ విడుదల చేయడం తప్పు.. ఏపీ అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టును ఆపే ఉద్దేశ్యం తెలంగాణ ప్రభుత్వానికి మిగతా 2లో

'రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు.



## తుమ్మల నాగేశ్వరరావు అసలు మనిషేనా..?



- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసలు మనిషేనా..? మానవత్వం ఉందా..?అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఫైర్ అయ్యారు.
- ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టారు.. కోల్పోయిన తన భర్తను గుర్తు చేసుకుంటూ బాధతో కన్నీళ్లు పెట్టుకుంటే డ్రామా అంటారా? అని మండిపడ్డారు. మిగతా 2లో

## యుద్ధం ఆపకుంటే ఉక్రెయిన్‌కు తొమహాక్‌లు ఇస్తాం

ఆయన ఇజ్రాయెల్‌కు వెళ్తూ తన విమానం ఎయిర్‌ఫోర్స్ వన్‌లో మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. 'ఈ యుద్ధానికి ముగింపు పలకకుంటే నేను వారికి (ఉక్రెయిన్) తొమహాక్‌లు అందజేస్తాను. తొమహాక్‌లు చాలా ప్రత్యేకమైనవి, శక్తిమంతమైనవి, ప్రభావవంతమైనవి. నిజంగా చెప్తున్నా ఉక్రెయిన్ చేతికి ఇలాంటి ఆయుధాలు అందటం రష్యాకు అస్సలు మంచిది కాదు. ఉక్రెయిన్‌కు తొమహాక్‌లు ఇచ్చే అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. కానీ, యుద్ధాన్ని ముగించేందుకు అదే సరైన పని. ఇలాంటి పరిస్థితి రావాలని రష్యా కోరుకోదనే అనుకుంటున్నా. ఈ అంశంపై నేను రష్యాతోనూ మాట్లాడే అవకాశాలు లేకపోలేదు'అని ట్రంప్ పేర్కొన్నారు. ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. ఆ సందర్భంగా ఉక్రెయిన్‌కు తొమహాక్ క్షిపణులు అందజేసేందుకు సిద్ధమని చెప్పినట్లు ట్రంప్ వెల్లడించారు. ఉక్రెయిన్‌పై కీలకమైన ఆయుధాలు వాడకుండా రష్యాపై కూడా తాను ఒత్తిడి తీసుకురాగలనని పేర్కొన్నారు. కాగా, ఉక్రెయిన్‌కు తొమహాక్ క్షిపణులు అందిస్తే రష్యా- అమెరికా మధ్య సంబంధాలు దారుణంగా దెబ్బతింటాయని పుతిన్ ఇటీవలే హెచ్చరించారు.

### చైనాను అడ్డుకోవడానికి భారత్ మద్దతు కావాలి: స్కాట్ బెసెంట్

ఇదే సమయంలో చైనాను టార్గెట్ చేసి.. ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆరోపణలు గుప్పించారు.అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ తాజాగా ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'అ?మెరికా ప్రపంచ శాంతి, ఆర్థిక స్థిరత్వం కోసం కృషి చేస్తోంది. ఇదే సమయంలో చైనా ప్రపంచంలో వార్ ఎకానమీకి ఫైనాన్స్ చేస్తోందని ఆరోపించారు. అరుదైన ఖనిజాల ఉత్పత్తి, సరఫరాపై చైనా పెంచుకుంటున్న ఆధిపత్యాన్ని అడ్డుకోవడంలో భారత్, యూరోపియన్ దేశాలు అమెరికాతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. అయితే, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరికరాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ సామగ్రి తయారీలో ఈ ఖనిజాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. చైనా ఈ వనరులలో దాదాపు 70% సరఫరాను నియంత్రిస్తుండటంతో, అమెరికా దీనిని వ్యూహాత్మక ముప్పుగా చూస్తోంది. ఇక, అక్టోబర్ 9 నుంచి అరుదైన ఖనిజాల ఎగుమతులకు అనుమతులు తప్పనిసరి చేస్తూ చైనా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.అయితే.. ఆయన మాటల్లో స్పష్టంగా చైనాపై వ్యతిరేక ధోరణి కనిపించింది.

## పద్ధతి మార్చుకోండి.. లేదంటే చర్యలు తప్పవు

అధిష్ఠానం తీవ్రంగా స్పందించింది. నేతలు కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మధ్య కొనసాగుతున్న ఆధిపత్య పోరు బహిరంగ విమర్శల స్థాయికి చేరడంతో, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు రంగంలోకి దిగి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆయన ఈ వ్యవహారంలో జోక్యం చేసుకున్నారు.కొంతకాలంగా కోటంరెడ్డి, వేమిరెడ్డి వర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు విలేకరుల సమావేశాలు నిర్వహిస్తూ బహిరంగంగా విమర్శలు చేసుకోవడం పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తోందని అధిష్ఠానం భావించింది. ఈ విషయం చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో, తక్షణమే పరిస్థితిని చక్కదిద్దాలని ఆయన పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు.దీంతో పల్లా శ్రీనివాసరావు ఇద్దరు నేతలకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. వారిద్దరి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, తమ వ్యవహార శైలిని వెంటనే మార్చుకోవాలని స్పష్టం చేశారు. "పార్టీ క్రమశిక్షణను కాపాడటం ప్రతి కార్యకర్త, నాయకుడి ప్రాథమిక బాధ్యత. దానిని ఉల్లంఘించే వారిపై ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడం" అని పల్లా హెచ్చరించినట్లు సమాచారం. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకూడదని ఆయన ఇద్దరు నేతలకు గట్టిగా సూచించారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం చేపట్టనున్న శ్రీశైలం, కర్నూలు పర్యటనలను అత్యంత విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు కూటమి నేతలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతోందని, దానికి నిదర్శనమే ఇటీవలి గూగుల్ ఒప్పందమని ఆయన అన్నారు.ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ ప్రత్యేక చొరవతోనే గూగుల్ సంస్థ రాష్ట్రానికి ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం వెనుక ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్టు, దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని ఆయన గుర్తుచేశారు.గత ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వాటిని సరిదిద్దడానికే చాలా సమయం పట్టిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. రాయలసీమను పారిశ్రామిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.రేపటి పర్యటనలో ప్రధాని మోదీ రూ.13 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. కర్నూలులో జరిగే 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమిలోని మూడు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## తుమ్మల నాగేశ్వరరావు అసలు మనిషేనా..?

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసలు మనిషేనా..? మానవత్వం ఉందా..?అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఫైర్ అయ్యారు.ఈ మేరకు ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టారు.. కోల్పోయిన తన భర్తను గుర్తు చేసుకుంటూ బాధతో కన్నీళ్లు పెట్టుకుంటే డ్రామా అంటారా? అని మండిపడ్డారు.కమ్మ సామాజిక వర్గం వాళ్ళు ఓట్లు వేస్తే అదే సామాజిక వర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యారని, అదే సామాజిక వర్గం ఎమ్మెల్యే చనిపోతే ఉప ఎన్నిక వచ్చిందని అన్నారు. మాగంటి సునీత బిడ్డలు, కొడుకు ప్రచారం చేస్తే యాక్షన్ ఎట్లా అవుతుందని మాజీ మంత్రి నిలదీశారు.మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ వెంటనే బీఆర్ఎస్ నాయకురాలు, జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రుల భాషను మహిళలు వినాలి.. ఆడబిడ్డను మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్ అవమానించారని ఆరోపించారు. మంత్రి పొన్నం మాట్లాడుతుంటే పక్కనే మేయర్ ఉన్నారు.. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.. మేయర్ స్పందించి ఉంటే బాగుండేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ చనిపోతే దేశవ్యాప్తంగా రాజీవ్ గాంధీ ఫోటోలతో ప్రచారం చేయలేదా..? అని ప్రశ్నించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అసలు మనిషేనా.. ఆయనకు మానవత్వం ఉందా ? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వీ శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. కోల్పోయిన తన భర్తను గుర్తుచేసుకుని బాధతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే డ్రామా, యాక్షన్ అంటారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కమ్మ సామాజికవర్గం వాళ్ళు ఓట్లు వేస్తే.. అదే సామాజిక వర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు గెలిచి మంత్రి అయ్యారని గుర్తుచేశారు.ఇప్పుడు అదే కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యే చనిపోతే ఉప ఎన్నిక వచ్చిందని, ఆయన భార్య, బిడ్డలు, కొడుకు ప్రచారం చేస్తే యాక్షన్, డ్రామా ఎట్లా అవుతుంది? అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు.

### రైతులు అధిక ఆదాయం వచ్చే నూనెపంటల వైపు మొగ్గు చూపాలి

రైతులు అధిక ఆదాయం వచ్చే నూనె గింజలు, ఆయిల్ పామ్ ,ఉద్యానవన పంటల వైపు మొగ్గుచూపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు.యూరియా వాడకాన్ని తగ్గించి, సమతుల్య ఎరువుల వాడకం అలవర్చుకోవాలని ఆయిల్ పామ్ లో అంతర పంటలు వేసి తక్కువ విస్తీర్ణంలో అధిక ఆదాయం పొందే విధంగా వ్యవసాయ ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో నేషనల్ మిషన్ ఆన్ ఈడిబుల్ ఆయిల్, ఆయిల్ సీడ్స్ పథకం ద్వారా రైతుకు వంద శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించి వివిధ జిల్లాల రైతులతో నూనె పంటల సాగులో వారి అనుభవాలను పంచుకొన్నారు. జాతీయ నూనే గింజల పథకాన్ని 2025-26 సంవత్సరంలో రూ. 66.67 కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించుచున్నట్టు తెలిపారు.ఇందులో భాగంగా ఈ యాసంగి సీజనులో 45,350 ఎకరాల్లో 38434 క్వింటాళ్ళ వేరుశనగ విత్తనాలు రూ. 46.14 కోట్లతో మహబూబ్ నగర్, పర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రైతునేస్తంలో భాగంగా విత్తన పంపిణీ తర్వాత సీసీఐ తయారుచేసిన కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు వివరించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలుకు తీసుకున్న చర్యలను వివరించారు. అదే విధంగా పశు సంవర్ధక శాఖ పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణ ,వ్యాక్సినేషన్ చర్యలను తెలిపారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం తరువాత సచివాలయంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన పదిమంది రైతులకు విత్తనాలు అందచేసి, వారితో ముచ్చటించారు.

### పదేళ్లలో ఏపీ రూపురేఖలు మారిపోతాయ్

ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 16 సీట్లు టీడీపీకి పట్టం కట్టారని.. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అంతా కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలతో పాటు, ఏపీలోనూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్‌కు విశాఖ వేదిక కావడం గొప్ప విషయమని.. అమెరికా తర్వాత ఏపీకే ఈ డేటా సెంటర్ రాబోతుందని తెలిపారు. సముద్ర గర్భం ద్వారా కేబుల్ వేసి, ప్రపంచం మొత్తం లింక్ చేయబోతున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి వల్ల తెలుగు వాడి ప్రతిష్ట విశ్వ వ్యాప్తం అవుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ విప్లవం తీసుకు వచ్చినప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారని గుర్తుచేశారు.

# సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక...

లోకేశ్ ఈ వివరాలు వెల్లడించారు.ఈ ప్రాజెక్టు కేవలం రాష్ట్రానికే కాదని, యావత్ భారతదేశానికే గర్వకారణమని ఆయన అన్నారు. అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ ఇదేనని తెలిపారు. ఈ ఒక్క పెట్టుబడితోనే రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,000 ఉద్యోగాలు లభిస్తాయని, రాబోయే ఐదేళ్లలో స్థానిక ఆర్థిక వ్యవస్థపై దాదాపు రూ.48 వేల కోట్ల సానుకూల ప్రభావం చూపుతుందని వివరించారు. "గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలను మార్చినట్లే, ఇప్పుడు గూగుల్ విశాఖ దశను మార్చబోతోంది" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ భారీ ప్రాజెక్టును సాధించడం వెనుక సీఎం చంద్రబాబు దార్శనికత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషి ఉందని లోకేశ్ తెలిపారు. గూగుల్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల్లో కీలక సవరణలు చేసిందని, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంపూర్ణ సహకారం అందించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉండటం వల్లే ఇంత వేగంగా పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామని అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వంపై లోకేశ్ విమర్శలు

గత వైసీపీ ప్రభుత్వంపై ఈ సందర్భంగా లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి గూగుల్ రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఆ సంస్థకు వ్యతిరేకంగా మెయిల్స్ పంపారని ఆయన ఆరోపించారు. వారి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి జరగలేదని, పెట్టుబడిదారులు భయపడి పారిపోయారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చామని అన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇకపై ప్రతి వారం ఒక కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన ఉంటుందని లోకేశ్ స్పష్టం చేశారు.ఒకప్పుడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ స్వరూపమే మారిపోయినట్లు, ఇప్పుడు టెక్ దిగ్గజం గూగుల్ పెట్టుబడులతో విశాఖపట్నం రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ రాకతో విశాఖలో లక్షకు పైగా ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని, రాష్ట్రాభివృద్ధిలో ఇదొక కీలక మైలురాయి కానుందని ఆయన తెలిపారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లోకేశ్ ఈ మేరకు వివరించారు.విశాఖకు కేవలం గూగుల్ డేటా సెంటర్ మాత్రమే కాకుండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో పనిచేసే అనేక అనుబంధ కంపెనీలు కూడా తరలివస్తున్నాయని మంత్రి వివరించారు. ఈ భారీ పెట్టుబడి వెనుక సుదీర్ఘ కృషి ఉందని, 2024 సెప్టెంబర్‌లో గూగుల్ ప్రతినిధులతో తొలి సమావేశం జరిగిందని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను అమెరికా వెళ్లి గూగుల్ క్లౌడ్ యాజమాన్యంతో చర్చలు జరిపానని, నవంబర్‌లో ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారని తెలిపారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం పలుమార్లు చర్చించిన తర్వాతే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు.తమ ప్రభుత్వ విధానం 'ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ' అని లోకేశ్ పునరుద్ఘాటించారు. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అనంతపురం, కర్నూలులో పంప్డ్ స్టోరేజ్, సిమెంట్ పరిశ్రమలు, కడప, చిత్తూరు జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాలు, శ్రీసిటీలో బ్లూస్టార్, డైకెన్ వంటి సంస్థల విస్తరణ, ప్రకాశంలో రిలయన్స్ పెట్టుబడులు, గోదావరి జిల్లాల్లో ఆక్వా రంగం అభివృద్ధి వంటి ప్రణాళికలను వివరించారు.తాము ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని, ఒక్క ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు తీసుకురావడాన్ని ఒక ఛాలెంజ్‌గా స్వీకరించామని లోకేశ్ అన్నారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. మేము కేవలం ఎంవోయూలపై సంతకాలకే పరిమితం కాము, వాటిని ఆచరణలో చేసి చూపిస్తాం. కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు కలిసి పనిచేస్తుండటంతో ఏపీలో డబుల్ ఇంజిన్ కాదు, 'డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. మంగళగిరి-ఆత్మకూరు పరిధిలోని టాటా హిటాచి షోరూం గ్రాండ్ ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్.. రిబ్బన్ కట్ చేసి, షోరూం ఓపెన్ చేశారు.అనంతరం కీలక ప్రకటన చేశారు నారా లోకేష్.

# బనకచర్ల ప్రాజెక్టు ఆపే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? లేదా..?

ఉందా?లేదా? అని మాజీ మంత్రి హరీశ్ రావు సూటి ప్రశ్న వేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు పీఎఫ్ఆర్ టెక్నో ఎకనామికల్ అప్రైజల్ కోసం వచ్చిందని, అనుమతుల ప్రక్రియ ప్రోగ్రెస్‌లో ఉందని, ప్రాసెస్ చేస్తున్నాం అని స్పష్టం చేస్తూ.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సెప్టెంబర్ 23 నాడు సీఎం రేవంత్ రెడ్డి కి ఉత్తరం రాశారని తెలిపారు. ఇదే విషయాన్ని నేను అక్టోబర్ 11 తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించి నిలదీశానని అన్నారు. అనుమతులు ఇవ్వొద్దు అంటూ కేంద్ర మంత్రికి ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయకపోవడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.అక్టోబర్ 6 నాడు ఏపీ ఇ= టెండర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ దాన్ని అడ్డుకోవాలని కోరుతూ కేంద్ర జలశక్తి మంత్రికి సీఎం గానీ, ఇరిగేషన్ శాఖ మంత్రిగానీ ఇప్పటివరకు ఎందుకు ఉత్తరం రాయలేదు? అని ప్రశ్నించారు. ఇదే విషయంలో తెలంగాణ ఇరిగేషన్ సెక్రెటరీ, ఎందుకు కేంద్ర జలశక్తి సెక్రటరీకి ఉత్తరం రాయడం లేదు? అని ప్రశ్నించారు. పాత డేట్ వేసి, ఈఎన్సీతో జీఆర్ఎంబీ కి ఉత్తరం రాస్తే ఏం లాభం? అని ప్రశ్నించారు. ఒకవైపు ఏపీ అక్రమ ప్రాజెక్టు కట్టేందుకు వేగంగా ముందుకు కదులుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తెలంగాణ ప్రజలను బ్యాక్ డేటెడ్ లెటర్లతో మభ్య పెడుతోందన్నారు. గోదావరి నదీ జలాలను వరద జలాల పేరిట తరలించేందుకు తలపెట్టిన ఏపీ అక్రమ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తోందన్నారు. ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు మొదలు.. డీపీఆర్‌కు టెండర్లు ఆహ్వానించే వరకు ప్రతి సారి బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, నిద్ర లేపుతూ వచ్చిందన్నారు. తెలంగాణ భవన్ వేదికగా మొన్న ప్రెస్ మీట్ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తే, మూడు రోజుల తర్వాత నెమ్మదిగా నిద్రలేచి పాత డేట్‌తో లేఖ విడుదల చేయడం సిగ్గుచేటని విమర్శించారు.బనకచర్లను అడ్డుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నిలదీసిన ప్రతి సారి.. లేఖలు రాయడం, 'మమా' అనిపించి చేతులు దులుపుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. కర్ణాటక కాంగ్రెస్, ఆంధ్రా టీడీపీ, మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను కొల్లగొట్టేందుకు కుట్రలు చేస్తుంటే రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ఆరోపించారు. 22 నెలల్లో 55 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డికి.. ఏనాడూ తెలంగాణ నీటి ప్రయోజనాలు గుర్తు రాకపోవడం మన దౌర్భాగ్యమని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా కళ్ళు తెరిచి కుళ్ళు రాజకీయాలు మానేసి తెలంగాణ ప్రయోజనాల కొరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళు.. తెలంగాణ నీటి హక్కులు కాపాడటం కోసం న్యాయ పోరాటానికి సిద్ధపడు.. అని హితవు పలికారు.గురుకులాలకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలేనా..? అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. కమీషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..? అని విమర్శించారు. హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ అనుసరిస్తున్న సిద్ధాంతమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.ఇంకా ఆయన ఏమన్నారంటే.. 'రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రూ.12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?' అని ప్రశ్నించారు.'కమీషన్లు రావనే గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? చిత్తశుద్ధిలేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూమంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గం. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? పెండింగ్ లో ఉన్న మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడిస్తారు? అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అద్దె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడిస్తారు?' అని హరీశ్‌రావు నిలదీశారు.'మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సమస్యలకు పరిష్కారం ఎలా చూపుతారు? గణితం ఉపాధ్యాయులను నియమించాలని నిన్న మెదక్ జిల్లా చేగుంట గురుకులం విద్యార్థులు రోడ్డెక్కారు? పురుగులన్నం మాకొద్దు అంటూ నిత్యం ఏదో ఒక చోట విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు? గురుకులాల మీద ప్రభుత్వానికి పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియజేస్తున్నారు? బడిబాట పట్టాల్సిన విద్యార్థులను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డీ మీ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారు. విష వలయాలుగా మార్చారు. అపఖ్యాతిని మూటగట్టుకున్నారు' అని మండిపడ్డారు.

# ప్రధాని ఏపీ పర్యటన.. కొత్త అవకాశాలకు ద్వారమన్న మంత్రి

అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.కాగా.. రేపు ప్రధాని మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్పోర్ట్‌కు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ఎలిప్యాడ్స్‌కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరుగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు వెళ్లనున్న ప్రధాని మోదీ.. అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.ఉగ్రవాదులు పాతాళంలో దాక్కున్నా మన సైనిక బలగాలు వేటాడుతా యని స్పష్టంచేశారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్' (ఎన్ఎస్‌జీ) 41వ వ్యవస్థాపక దినోత్స వంలో మంగళవారం ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా అమిత్ షా.. 'పాకిస్తాన్‌లోని ఉగ్రవాద ప్రధాన కేంద్రాలు, శిక్షణ స్థావరాలు, లాంచ్‌పాడ్లను ధ్వంసం చేయగలమని ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. పహెల్గాం దాడికి కారణమైన ఉగ్రవా దులను మన భద్రతా దళాలు ఆపరేషన్ మహ దేవ్ ద్వారా అంతమొందించాయి. ఈ రెండు ఆపరేషన్లు మన భద్రతాబలగాలపై ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచాయి. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఉగ్రవాదుల పట్ల ఏమాత్రం కనికరం లేని విధానాన్ని అమలు చేస్తున్నాం. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని తొలగించినప్పటి నుంచి సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్ వరకు గమనిస్తే.. మన భద్రతా బల గాలు ఉగ్రవాదులు ఏ మూలలో దాక్కున్నా అంతమొందించగలవని అర్థమవుతుంది.ఉగ్ర వాదుల నుంచి దేశాన్ని రక్షించేందుకు 2019 నుంచి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, ఎన్ఐఏ చట్టం, మనీలాండరింగ్ నిరో ధక చట్టం వంటివి అందులో భాగమే. కొత్త క్రిమినల్ లాలో ఉగ్రవాదాన్ని మొదటిసారి నిర్వచించి సంస్థలను చట్టవ్యతిరేకమైనవిగా ప్రకటించాం'అని అమిత్ షా వివరించారు. ఉగ్రవాదులు ఏరివేత లోనే కాకుండా మతపరమైన స్థలాలు, దేశ అంతర్గత జలమార్గాలు, పార్లమెంటు తదితర 770 ప్రాంతాల్లో ఎన్ఎస్‌జీ నిఘా కొనసాగి స్తోందని ప్రశంసించారు. ఆయా ప్రాంతాల 3డీ మోడళ్లను కూడా రూపొందిస్తున్నామని ఎన్ఎస్‌జీ డైరెక్టర్ జనరల్ బ్రిఘు శ్రీనివాసన్ తెలిపారు.

## 'ఆ భయంతోనే చంద్రబాబు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు'

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు తప్పులు మీద తప్పులు చేస్తూ కూడా అడ్డగోలుగా బుకాయిస్తున్నారని విమర్శించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శులతో సజ్జల సమావేశమయ్యారు. 'భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి మద్యం అసలుదా.. నకిలీదా అని తెలుసుకునేలా యాప్ పెట్టలేదు. చంద్రబాబు యాప్ పెట్టారంటే నకిలీ మద్యం ఉన్నట్లే కదా..?, చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తూ కూడా అడ్డంగా బుకాయిస్తున్నారు. సడెన్‌గా ఒకడు ఆఫ్రికానుంచి వస్తాడు, అతనికి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతారు. అతని వీడియో బయటికి వస్తుంది, జోగి రమేష్ పేరు చెబుతాడు.. అతను చెప్పినందుకే చేశానంటాడు, నకిలీ మద్యం కేసులో చంద్రబాబు అడ్డం దొరికారు. ఆ భయంతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. బెల్ట్ షాప్‌లు ఉన్నాయని చంద్రబాబే ఒప్పుకున్నారు.. కల్తీ మద్యాన్ని అసలు మద్యంలా చూపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు పెట్టాం.. ఆ దుకాణాలకు వచ్చిన మద్యం ఏ డిస్టిలరీ నుంచి వచ్చిందో తెలుసేలా చేశాం. దాని అమ్మకం జరిగితేనే డిస్టిలరీకి డబ్బులు వెళ్ళే విధంగా క్యూఆర్ కోడ్ పెట్టాం. పక్కాగా పకడ్బందీగా లిక్కర్ సేల్స్ జరిగాయి. టీడీపీ ప్రభుత్వం కల్తీ మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్నారు. 24 గంటలు బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు పెట్టి నకిలీ మద్యం ఏరులై పారిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కోవాలి. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. ఎన్ని కష్టాలు ఎదురైనా ఉవ్వెత్తున ఎగిసి పడి మనం పోరాటాలు చేస్తున్నాం. చంద్రబాబు గ్యాంగ్ బరితెగించి అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలి. పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం అయ్యేలా యాప్‌ను కూడా సిద్ధం చేశాం.. డేటా ప్రొఫైలింగ్ జరుగుతుంది. స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలి. పార్టీ కమిటీలు, సంస్థాగత నిర్మాణం విషయంలో పుంగనూరు, మడకశిర నియోజకవర్గాలను మోడల్ గా తీసుకుని ముందుకెళ్ళాలి. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహిస్తే నష్టమని చంద్రబాబు అంటున్నారు పీపీపీలో మెడికల్ కాలేజీలు మంచిదని చెబుతున్నాడు.. ఇంతకంటే దారుణం ఇంకేమైనా ఉంటుందా?' అని సజ్జల ప్రశ్నించారు.నామినేషన్ వేయడానికి వెళ్లేముందు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీల మధ్య జరిగే ఎన్నిక కాదు..

# చంద్రబాబు డైరెక్షన్‌తోనే జనార్దనరావుతో వీడియో రికార్డింగ్

డైరెక్షన్‌లోనే ఈ కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయంలో వేణు మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం కేసులో టీడీపీ నాయకులు వరుసగా అరెస్టవుతున్నా, సిగ్గు లేకుండా వైఎస్సార్‌సీపీకి ఈ బురద అంటించాలనే కుట్రతో చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని ఎంపీ మిథున్‌రెడ్డి కేంద్ర హెూం మంత్రికి లేఖ రాశారని, దీంతో భయపడ్డ చంద్రబాబు దీనిని డైవర్ట్ చేయడానికే జోగి రమేష్ పేరును తెరపైకి తీసుకువచ్చారన్నారు. హడావుడిగా మీడియా సమావేశం నిర్వహించి 'దీనిలో కుట్రకోణం ఉంది.దాని కోసం సిట్ వేశాను. కొత్త పాత్రలను ప్రజలకు చూపిస్తాను' అన్నట్టుగా చంద్రుబాబు పరోక్ష వ్యాఖ్యలు చేశారన్నారు. ఆ వెంటనే జనార్దనరావు వీడియో విడుదలైందన్నారు. జోగి రమేష్ చెప్తేనే తాను నకిలీ మద్యం రాకెట్ నడిపించానంటూ ఈ వీడియోలో అతడు ఆరోపించాడన్నారు. సీఎం తన అనుకూల అధికారులతో వేసిన సిట్ విచారణ నిష్పక్షపాతంగా జరగదని స్పష్టం చేశారు.

ఈ సందేహాలకు బాబే జవాబు చెప్పాలి

'జుడీషియల్ రిమాండ్‌లో ఉన్న జనార్దనరావు వీడియో ఎలా రికార్డ్ చేశాడు? అంతకుముందే ఆయన తన ఫోన్ పోయిందని పోలీసులకు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చాడు. ఫోన్‌లేని వ్యక్తి వీడియో ఎలా రికార్డ్ చేశాడు? జుడీషియల్ రిమాండ్‌లో ఉండే ఈ వీడియో రికార్డ్ చేశాడని భావించినా, ఆయనను విచారించే అధికారులు చుట్టూ ఉంటారు. ఆయన నిలబడి, వినమ్రతతో మాట్లాడతాడు. కానీ.. ఈ వీడియో చూస్తే ఆయన చాలా స్వేచ్ఛగా కుర్చీలో కూర్చుని ఉన్నట్టు, పక్కనుంచి ప్రాంప్టింగ్ తీసుకుంటూ మాట్లాడుతున్నట్టు కనిపిస్తోంది. అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చేటప్పుడు రికార్డ్ చేసిన వీడియోగా కూడా దీనిని భావించే పరిస్థితి కనిపించడం లేదు.అందువల్ల జనార్దనరావుతో ఉద్దేశపూర్వకంగానే కావాల్సిన విధంగా చెప్పించి, వీడియో చిత్రీకరించినట్టు చాలా స్పష్టంగా అర్థమవుతోంది. ఈ సందేహాలకు చంద్రబాబే సమాధానం చెప్పాలి' అని వేణు అన్నారు. జైలులో రిమాండులో ఉన్న వ్యక్తి వీడియో రికార్డ్ చేసి, బయటకు విడుదల చేశారంటే, దీనికి ఏ అధికారి బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. జోగి రమేష్ కు జనార్ధనరావు సన్నిహితుడంటూ ఓ కట్టుకథ అల్లారన్నారు. 2024లో తంబళ్లపల్లి టీడీపీ అభ్యర్థిగా జయచంద్రారెడ్డికి చంద్రబాబు బి%-%ఫామ్ ఇచ్చిన సమయంలో ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు బదులు జనార్దనరావు ఉన్నాడన్నారు.ఈ ఫొటోలు కూడా అన్ని పత్రికల్లోనూ వచ్చాయన్నారు. దీనినిబట్టి జనార్దనరావు ఎవరికి అత్యంత సన్నిహితుడో ప్రజలే అర్థం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వ పెద్దల అండ, భరోసా లేకపోతే అంత ధీమాగా ఒక కేసులో నిందితుడు ఆఫ్రికా నుంచి ఆవిధంగా వస్తాడా అని ప్రశ్నించారు. తొలుత ఆయన ఆఫ్రికా నుంచి విడుదల చేసిన వీడియోలో నకిలీ మద్యం వ్యవహారంలో ఏ రాజకీయ పార్టీ సంబంధం లేదని చెప్పాడన్నారు. రిమాండ్‌కు వెళ్లిన తరువాత జనార్దనరావు మాట ఎలా మారిందని ప్రశ్నించారు. గ్రూప్-1 అభ్యర్థులతో మాట ముచ్చట నిర్వహించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. పేద విద్యార్థులతో ఈ ప్రభుత్వం తలపడుతున్నదని.. లక్షలు ఇచ్చి లాయర్లను తీసుకొచ్చి పేద విద్యార్థులపై ప్రయోగిస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ పరిపాలనలో సైతం అవకతవకలు జరిగాయని విద్యార్థులు చెప్పారని.. ఆనాడైనా, ఈనాడైనా విద్యార్థులకు న్యాయం జరగాలనే తాను కోరుతున్నానని అన్నారు. విద్యార్థులకు ఉద్యోగాలు రావాలనే తెలంగాణ తెచ్చుకున్నామని.. గ్రూప్ -1లో అక్రమాలు జరిగాయని ప్రతి ఒక్కరూ చెబుతున్నారని తెలిపారు. ఈ ఎగ్జామ్‌ను రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పారదర్శకంగా రిక్రూట్‌మెంట్లు చేసి ఉంటే రాత్రికి రాత్రే అపాయింట్‌మెంట్లు ఇవ్వాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు.ఉద్యోగాలు వచ్చిన వారి పేపర్లు బయట పెట్టడానికి ప్రభుత్వానికి భయం ఎందుకని నిలదీశారు. ర్యాంకర్ల పేపర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు వెనక్కి పోతుందని అన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను తుంగలో తొక్కి నాన్ లోకల్స్ 8 మందికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. రాహుల్‌గాంధీ బిహార్ ఎన్నికల్లో తిరుగుతూ తెలంగాణలో విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఆయన వెంటనే ఇక్కడకు రావాలని.. లేదంటే తాము బిహార్‌కు వస్తామని హెచ్చరించారు. కోర్టులో ఈ అంశంపై విచారణ ఉందని.. న్యాయమూర్తులు ఆలోచన చేయాలని కోరారు.


# శ్రీకాళహస్తి పోలీసుల మెరుపు దాడి అక్రమ టపాకాయల పట్టివేత



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్: మునిరత్నం**

తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి రూరల్ మండలం, అరవకొత్తూరు గ్రామంలో అక్రమంగా టపాకాయలను నిల్వ ఉంచిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. పూర్తి వివరాల ప్రకారం అనిల్ అనే వ్యక్తి దీపావళి పండుగని ఆసరాగా చేసుకుని, చట్టబద్ధమైన లైసెన్సు లేకుండానే పెద్ద ఎత్తున టపాకాయలను గోదాములో నిల్వ ఉంచి, వాట్సాప్ గ్రూపుల ద్వారా తక్కువ ధరలకు టపాకాయలను విక్రయిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. దీంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి గోదాముపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో సుమారు రూ.5 లక్షల విలువైన వివిధ రకాల టపాకాయల సామాగ్రి (ఫైర్వర్క్స్, క్రాకర్స్, బాటిల్స్ రాకెట్లు మొదలైనవి)ను పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. టపాకాయలు విక్రయించడానికి అనిల్ వద్ద అవసరమైన అనుమతులు లేవని నిర్ధారించడంతో అతని మీద సంబంధిత చట్టపరమైన కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి వెంకట కిషోర్ మాట్లాడుతూ, దీపావళి సీజన్ సందర్భంగా లైసెన్సు లేని వారు టపాకాయలను నిల్వ ఉంచడం, అమ్మడం చట్టవిరుద్ధమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శ్రీకాళహస్తి ఆలయాన్ని సందర్శించిన ఏపీ పొల్యూషన్ బోర్డు చైర్మన్ పి.క్రిష్ణయ్య



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్: మునిరత్నం**

ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి. క్రిష్ణయ్య, రిటైడ్ ఐఏఎస్ ఈరోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం దేవస్థానానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాహు-కేతు పూజలు చేయించి, అంతరాలయ దర్శనంలో స్వామి, అమ్మవార్లను దర్శన ఏర్పాట్లు చేయించి, ప్రత్యేకంగా ఆలయ పండితులతో వేదాశీర్వచనలు ఇప్పించారు. ఆ తదుపరి క్రిష్ణయ్య ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలను పరిశీలించారు. దేవస్థానం చేపడుతున్న సేంద్రియ వ్యర్థాల నుంచి ఎరువుల తయారీ యంత్రాలను తనిఖీ చేసి, వాటి పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అధికారులకు పలు సూచనలు చేస్తూ, పర్యావరణ పరిరక్షణలో మరింత సమర్థంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్బంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బాపిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ

– తలపా దామోదరం రెడ్డి



**ఏర్పేడు, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని పల్లంపేట గ్రామం నందు కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు మరియు ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు అయిన షర్మిలారెడ్డి సూచనలతో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఓట్ చోర్ గద్దిచోడ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి అయిన తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాను రాను ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని, ఓట్ చోర్ గద్దిచోడ్ అనే కార్యక్రమానికి ప్రజల్లో విశేషమైనటువంటి స్పందన లభిస్తుందని, కావున రానున్న రోజులన్నీ కాంగ్రెస్ పార్టీవేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన రెడ్డి, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, చరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి నాడు డిబిఎస్ ప్రతిభ అవార్డులు బహూకరణ



**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**

స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు స్వర్గీయ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ స్వర్గీయ దామిశెట్టి శ్రీనివాస నాయుడు పేరు మీద ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ అవార్డులు బహుకరించటం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి కావలిలో పేరు పొందిన డాక్టర్ రవికుమార్ చేతుల మీదుగా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం మూడవ సంవత్సరం నాలుగవ సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మరియు పాలిటెక్నిక్ మొదటి మరియు ద్వితీయ సంవత్సరాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్రతిభ అవార్డులను బహుకరించటం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ కళాశాల చైర్మన్ అయినటువంటి శ్రీనివాస్ నాయుడు పేరు మీద విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ అవార్డులు ఇవ్వడం వాళ్లకి ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని ఇటువంటి అవార్డుల వలన విద్యార్థుల్లో విద్యా ప్రేరణ కోసం ఇటువంటి అవార్డులు చాలా అవసరమని ఆయన తెలియజేశారు. తండ్రి పేరు మీదవారి తనయుడు దామిశెట్టి సుధీర్ నాయుడు , ఇలా ఏర్పాటు చేయటం పేద విద్యార్థులకు ఎంతో సహకారంగా ఉంటుందని ఇది ఎంతో హర్షింతదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కావలి పరిసర ప్రాంతాల్లో ఉండేటువంటి ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు విద్యావంతులైన ప్రతి పేద విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ అవార్డులు బహుకరించబడుతుందని కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు సూచించారు. అదేవిధంగా భవిష్యత్తులో ఈ ప్రతిభ అవార్డులు ప్రతి సంవత్సరం ఏపీజే అబ్దుల్ కలాం జయంతి నాడు మా నాన్నపేరు మీద కళాశాలలో ఆయా విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వటం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అవార్డులను గెలుపొందాలని సూచించారు. అదేవిధంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని, ఒక సామాన్య కుటుంబం నుంచి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి వరకు ఎదిగిన ఆయన జీవితం, 'మిస్సైల్ మ్యాన్'గా దేశానికి అందించిన సేవలు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన ఆయన బోధనలు గుర్తు చేసుకోవడం చాలా ముఖ్యం. ఆయన జీవితం, సాధించిన విజయాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయి. ఆయన జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా కూడా జరుపుకుంటారు. అదేవిధంగా ఇది విద్యార్థులకు మంచి మార్పును సాధించే సువర్ణ మార్గం అని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివి రావు మాట్లాడుతూ ఈ అవార్డులో ఇవ్వటం వలన విద్యార్థిని విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని అందువల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరిగి మంచి మార్కులు సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి రమేష్ బాబు , కళాశాల డైరెక్టర్ దామిశెట్టి మల్లికార్జున రావు , పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ ఆర్.వి రమణయ్య , మురళీకృష్ణ , వాణి ప్రవీణ , మురళి, దామోదర్ రెడ్డి , శ్రీలత,వేణుగోపాల్ , సురేష్ , వై వి రావు , చందన , చరిత , గ్లోరీ , దిలీప్ , సుమన్ , కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్ , అన్ని విభాగాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరాపల్లి పంచాయతీలో ఇంటి పన్నులు మాయం...

– దోషులపై చర్యలు తీసుకోవాలి



**దేవరాపల్లి గాయత్రి వార్తలు:**

దేవరాపల్లి,పంచాయతీలో ఇంటి పన్నులు వసూళ్లులో జరిగిన అవి నీతి పై సమగ్రమైన దర్యాప్తు జరిపించి అసలు దోషులను ఖైది చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు బుధవారం అయిన వీలేకర్ల సమాశంలో మాట్లాడారు మునగపాక నుంచి దేవరాపల్లికి బదిలీ పై వచ్చిన బిల్ కలెక్టర్ మరో మారు వక్రబుద్ధికి పాల్పుడ్డారని తెలిపారు దేవరాపల్లి గ్రామ ప్రజల కష్టాన్ని అదికార పార్టీ నాయకులు అండ దండలతో ఇంటి పన్నులు రూపంలో వసూళ్ళు చేసుకుని ప్రభుత్వానికి చెల్లించ కుండా స్వాహా చేశారని తెలిపారు ఇందులో ఇతర సిబ్బంది హస్తం ఉన్నట్లుగా స్పష్టంగా అర్దమౌతుందని తెలిపారు ఈ విషయమై స్థానిక పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి, ఎంపీడీవో ఎంవి సువర్ణరాజు వేర్వేరుగా జిల్లా పంచాయతీ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన అదికార పార్టీ అండ దండలు ఉండడంతో ఈ బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని తెలిపారు రికార్డులను, బీరువా తాళాలను సైతం నేటి వరకు అప్పగించ లేదన్నారు. వాటిని స్వాధీనం చేసుకు నేందుకు స్థానిక పంచాయతీ ఈవో అనంత ఉమాదేవి చేసిన పలు ప్రయత్నాలు ఫలించ లేదన్నారు గతఏడాది ఇంటి పన్ను సొమ్ము రూ.6 లక్షలే జమ చేసారని అన్నారు దేవరాపల్లి పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరం రూ.13 లక్షల మేర ఇంటి పన్ను వసూలు కావాల్సి ఉండగా గతే డాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మే 25 వ తేదీ వరకు రూ.6 లక్షలు మేర మాత్రమే బ్యాంక్ లో జమ అయ్యిందని తెలిపారు మిగిలిన సొమ్ములో ఎంత మేర వసూలు అయ్యిందో సమగ్రమైన దర్యాప్తు జరిపితే తప్పపూర్తి స్థాయిలో స్పష్టత రాదన్నారు పంచాయతీలో ఇప్పటికే ఇరిగేషన్ భూములకు గ్రామ కంఠాలకు ఇంటి నిర్మాణ అనుమతులు పేరిట పెద్ద ఎత్తున కొందరు అన ధికారికంగా వసూళ్లకు పాల్పుడు తున్నారని తెలిపారు గతంలో కూడా బాత్ రూములు కుంభకోణంలో పంచాయతీ ఇ ఓ సస్పెండ్ అయ్యారని గర్తు చేసారు ఇలా ఎంతో మంది అది కారపార్టీ నాయకులు చేతుల్లో బలై పోతున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో తాజాగా వెలుగు లోకి వచ్చిన అవినీతి ఆరోపణలతో పంచాయతీలో సర్వత్రా చర్చ నీయాంశంగా మారిందని దీన్ని అన్ని కోణాల్లో సమ గ్రంగా దర్యాప్తు చేపడితే నిధులు దుర్వి నియోగంతో సహా 2024- 2025 ఆర్దిక సంఘం నిదులు కూడా అవినీతి బట్ట బైలు అవుతుందని తెలిపారు ఈ అవినీతి వెనుక ఎవరెవరి హస్తాలు ఉన్నాయో ఉన్నతాధికారులు విచారించి నిగ్గు తేల్చాలని అసలు దోషులను ఖైదీ చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే




**కనిగిరి గాయత్రి వార్తలు:**

ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణం లో యం.పి.పి.యస్ ఉర్దూ పాఠశాల, 8, 9 వ వార్డు సచివాలయాలలో, అంగన్వాడి కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి డా!! కె టి సి పాపారాయుడు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం ద్వారా డయేరియా, టైఫాయిడ్, వైరల్ ఇన్ఫెక్షన్లు, కోవిడ్-19 వంటి అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. భోజనం చేయడానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లిన తర్వాత, బయట నుంచి వచ్చినప్పుడు సబ్బుతో కనీసం 20 సెకండ్లు చేతులు కడుక్కోవాలని సూచించారు. విద్యార్థులు చేతులు కడుక్కోవడం పై డెమో కార్యక్రమాలు, పోస్టర్లు, నినాదాలు, నిర్వహించారు. చిన్నారుల్లో పరిశుభ్రతపై చైతన్యం పెంపొందించేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన సమావేశాలు చేపట్టారు. "శుభ్రమైన చేతులు ఆరోగ్యమైన జీవితం"అనే నినాదంతో ప్రతి ఇంటిలోనూ, ప్రతి పాఠశాలలోనూ పరిశుభ్రత సంస్కృతిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు కనిగిరి గ్రంథ పాలకుడు షేక్ షరీఫ్, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జైనాభి, అంగన్వాడి సూపర్వైజర్ కె.సుమతి, మహిళా పోలీస్ పి మల్లీశ్వరి, ఏ. యన్.యం బి. గౌస్ బీ, అంగన్వాడి లు పి. అను రాధ, షేక్. రిజ్వాన, ఆషా వర్కర్ లు బి. ద్వారక, షేక్ రెహానా, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాగుంట కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఫిరోజ్

**కనిగిరి గాయత్రి వార్తలు:** ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి కి కనిగిరి టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, సీనియర్ నాయకులు నాదెళ్ల తిరుపతి రావు,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, ముస్లిం మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాజా, టౌన్ ప్రధాన కార్యదర్శి నాగ పాతూరు, వార్డు అధ్యక్షులు, పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, రామ సుబ్బా రెడ్డి ,కో క్లస్టర్ ఉండేలా శ్రీనివాసులు రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ నీలిశెట్టి అంజి నాయుడు, బూత్ ఇంచార్జ్ ఇలియాస్, యూత్ కార్యదర్శి మురళి పాల్గొన్నారు.





# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపం !

**- పిచ్చికుక్కల దాడి విద్యార్థినీలకు గాయాలు!!**
**- బాలికల హాస్టల్ ప్రహరీ గోడ నిర్మించాలి**

**రావికమతం గాయత్రి వార్తలు:** మరుగుదొడ్ల మరమ్మతులకు ఉన్న ప్రహారీని కూలగొట్టిన గుత్తేదారు దానిని నిర్మించకుండా విడిచిపెట్టడంతో విద్యార్థినిలకు ఇబ్బందికరంగా తయారయింది. కూలిన ప్రహారీ వద్ద గ్రీన్ మేట్ కట్టడంతో అది రంధ్రం పడి కుక్కలు చోరపడి విద్యార్థినీలను గాయపరుస్తున్నాయి. పనోడు పందిరి వేస్తే కాకులు పడగొట్టిన చందంగా మరుగుదొడ్ల నిర్మాణానికి ఉన్న ప్రహారీని గుత్తేదారు కూల దోస్తే అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థినీలకు శాపంగా మారింది అనక తప్పదు. అనకాపల్లి జిల్లా రావికవితం మండల కేంద్రంలో బిసి బాలికల వసతి గృహం లో నెలకొన్న సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వసతిగృహానికి ప్రహరీ గోడ లేకపోవడంతో ఈనెల తొమ్మిధిన12 మంది బాలికలను పిచ్చికుక్కలు దాడి చేశాయి. వసతి గృహంలో మరుగుదొడ్ల మరమ్మత్తులు చేయడం కోసం ఉన్న ప్రహరీ గోడను లారీ వెళ్లేటట్టుగా ప్రహరీ గోడను కూల్చివేశారు. గ్రీన్ మేట్ కట్టి చేతులు దులుపుకున్నారు. దీనితో ఈ మెట్ కన్నం పడి పిచ్చి కుక్కలు చొరబడ్డాయి పిల్లలపై దాడి చేశాయి. జిల్లా అధికారులు హాస్టల్లో



సందర్శించారు. నేటికీ వారం రోజులు అవుతున్న ప్రహరి గోడ నిర్మించలేదు. తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రహరీ గోడ కూల్చివేసిన కాంట్రాక్టర్ చేత తిరిగి ప్రహరీ నిర్మాణం చేయించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ కి ఈనెల 13 న ఫిర్యాదు చేశారు. తక్షణమే అధికారులు ప్రహరీ గోడ నిర్మాణం చేసి బాలికలకు రక్షణ కల్పించాల్సిందిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. గిరిజన సంఘం మండల నాయకులు పాడి అప్పారావు కోరారు.

# బల్క్ డ్రగ్ ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించండి

**రావికమతం గాయత్రి వార్తలు:** సిఐటియు, కెవిపిఎస్. వ్యవసాయ కార్మిక సంఘం. ఆదివాసి గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ ప్రజా సంఘాల పిలుపుమేరకు బల్క్ డ్రగ్ పారుకునే రద్దు చేయాలని ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించాలని " రావికమతం మండల కేంద్రంలో చీమలపాడు. పి కొట్నాబెల్లి గర్నికం గ్రామాల్లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటి జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్యవతి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే గోవిందరావు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గేమిల వాసు కెవిపిఎస్




మండల కార్యదర్శి సిహెచ్ సూరిబాబు మాట్లాడుతూ నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద ప్ర పర్యావరణం ప్రజలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని. ఈ బల్క్ డ్రగ్ పార్క్ ని రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న మత్స్యకారులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ చర్యలు చేపడుతుందని. ప్రజలు ,పర్యావరణం నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పరిశ్రమ వలన మత్స్యకారులకు ఉపాధి కోల్పోతారని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడతారని. ఇప్పటికె తానాం, తాడి, అచ్యుతాపురం ప్రాంతంలో మందులు పరిశ్రమల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. కాకినాడ తీరం తొండంగి వద్ద వచ్చిన బల్క్ పరిశ్రమని అక్కడ మత్స్యకారులు, రాజకీయ పార్టీలు వ్యతిరేకించడంతో రాజయ్యపేట తీసుకొచ్చారని. దీనిని రద్దు చేయాలని పోరాడుతున్న ప్రజా సంఘాల నాయకులు పైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని కావున వెంటనే అనుమతులు రద్దు చేయాలని. మత్స్యకారులపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గేమిలి రాజు సింగారపువలసయ్య పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్ కు శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలి

**- ఇరుకు గదుల్లో ఉండలేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**
**- 90 మందికి రెండే బాత్రూమ్ లు, అరుభయటే స్నానాలు**
**- జిల్లా అధికారులు హాస్టల్లపై ద్రుష్టి సారించాలి**
**- సిపియం పార్టీ నాయకులు బడుగు**

**(హనుమంతునిపాడు/కనిగిరి గాయత్రి వార్తలు:** హనుమంతునిపాడు మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహం అరకొర సౌకర్యాలతో నడుస్తుందని దీనికి శాశ్వత భవనాన్ని ప్రభుత్వం మంజూరు చెయ్యాలని సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ బడుగు వెంకటేశ్వర్లు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.





బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహం ఇనుప రేకుల నివాసంలో నడుస్తుందని ఎండల తీవ్రతకు ఒక విద్యార్థి కూడా హాస్టల్లో ఉండటానికి అవకాశం లేదన్నారు. మొత్తం 90 మంది విద్యార్థులు నాలుగు ఇరుకుగదుల్లో ఉంటున్నారని ఒక్కొక్క గదికి ఒక ఫ్యాన్ మాత్రమే ఉందని సరైనటువంటి వసతులు లేవన్నారు. స్టోర్ రూమ్స్ సైతం వర్షం వస్తే కారే పరిస్థితి ఉందని తెలిపారు. 90 మంది విద్యార్థులకు రెండు బాత్రూములు మాత్రమే ఉన్నాయని స్నానాలు ఆరు బయట చేయాల్సి వస్తుందని 90 మంది విద్యార్థులకు సరిపడంత నీటి వసతి లేదన్నారు. హాస్టల్ లోపల మురికి తోటి కాలువలు నిండి ఉన్నాయని పారిశుధ్యం సక్రమంగా లేదని దోమల బెడద తీవ్రంగా ఉంటుందని తెలిపారు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే మంచినీళ్లు సాగరు సప్లై జరుగుతుందని ఆ నీళ్లను నింపు పెట్టుకొని వారాంతరం వాడుకుంటున్నా దీనివల్ల జలుబు దగ్గు జ్వరాలు లాంటి అనారోగ్య కారణాలకు గురవుతున్నారని విద్యార్థులు తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు. సంక్షేమశాఖకు చెందిన జిల్లా అధికారులు స్పందించి వెంటనే హాస్టల్ల సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య, ఏలియ, రాజు పాల్గొన్నారు

# వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపీడీవో రామాంజనేయులు**

**కొండపి గాయత్రి వార్తలు:** వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కొండేపి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రామాంజనేయులు అన్నారు. ఆకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లోని ముప్పవరం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యా అభ్యసించడమే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి సారించాలని అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా కృషి



చేయాలని, విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవడమే కాకుండా వారి తల్లిదండ్రులకు వారి చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి కె. రత్నప్రభ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- మాడుగుల ఎమ్మెల్యే బండారు**

**చీడికాడ గాయత్రి వార్తలు:**



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దివంగత నేత నందమూరి తారకరామారావు ఎనలేని కృషి చేశారని, అటువంటి నేత ఆశయ సాధనకు కృషి చేయాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కోరారు. బుధవారం అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం లోని, బి సింగవరం అప్పలరాజు పురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాలను మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కష్టాలు బాధలు తెలుసుకున్న ఎన్టీఆర్ పార్టీని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపడమే కాకుండా రైతాంగాన్ని, విద్య వైద్య పరంగా అభివృద్ధి బాటలు వేశారన్నారు. అటువంటి మహానేత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి జనసేన బిజెపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ మద్యం పై గర్జించిన మాజీ మంత్రి ఆదిమూలపు

**సింగరాయకొండ గాయత్రి వార్తలు:** కొండపి నియోజకవర్గం సింగరాయకొండ మండల కేంద్రములో నకిలీ మద్యం తయారీ కి వ్యతిరేకంగా మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నాయకులు నకిలీ మధ్యాన్ని తయారు






చేస్తూ ప్రభుత్వం ద్వారా రాష్ట్రం లో మద్యం దుకాణాల్లో ఏదేచ్ఛగా అమ్ముకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, వేలకోట్ల సొమ్ము దండుకుంటూ టీడీపీ నాయకులు అక్రమార్జనకు తెరతీశారన్నారు,ఎన్నికల్లో చంద్రబాబు నాణ్యమైన మద్యం తక్కువ ధరకు అంటూ హామీ ఇవ్వడం అంటే అక్రమ మద్యం తయారు చేసి అమ్ముకోవడమా అని ప్రశ్నించారు. రాష్ట్రం లోని ప్రతీ పల్లెలో బెల్టు షాప్ లు వేలం జరుగుతున్న కూటమి ప్రభుత్వం చూసి చూడనట్టు ఉందని ఏద్దేవా చేశారు. ఈ నిరసన కార్యక్రమములో కొండపి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం చేతులు పరిశుభ్రంగా ఉంచాలి

**- మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి**

**కందుకూరు గాయత్రి వార్తలు:**




సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రతిరోజూ చేతులను పరిశుభ్రంగా కడుక్కొని ఆరోగ్యంగా ఉండాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గార్లపేట రోడ్డులోని ఆదర్శ పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగమైన డేటాల్ బానేగా స్వస్త్ ఇండియా క్యాంపెయిన్, డేటాల్ స్కూల్ హైజీన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్, రికెట్ సంస్థ, సార్డ్స్ సంస్థ అద్వర్యంలో మోడల్ పాఠశాలలో ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విద్యార్దులు ఖచ్చితంగా ప్రతిరోజూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకోవాలన్నారు. అంటువ్యాధుల వ్యాప్తిని నివారించాకుండా ప్రతి రొజూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్దులు ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల కలిగే నష్టాలను కుటుంబ సభ్యులకు వివరించి నార, గుడ్డ సంచులను వాడేలా చూడాలన్నారు. ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్దులు చేతులు కడుక్కునే ఏడు దశల పద్ధతి నేర్చుకుని పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అందరూ కలసి "నేనే మార్పు" అని సంకల్పం వ్యక్తం చేసి పరిశుభ్రత అవగాహనను పెంచే బాధ్యత స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెట్ సిల్వర్ మెడల్ (సౌత్ కొరియ) డోలా శ్యామల దేవి, డేట్టోల్ బనేగా స్వస్థ ఇండియా స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రహశిత్, లక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, విద్యార్ధులు పాల్గొన్నారు.